ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

Bullet Edition

సోమవారం, 19 ఆగస్టు 2024 www.prajaaswaramdaily.com 4 PM

రాష్ట్రంలో భారీ వర్షాలు

హైదరాబాద్, ఆగస్టు 19 (ప్రజాస్వరం) : రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట తదితర ప్రాంతాల్లో సోమవారం మధ్యాహ్నం నుంచి ఎడతెరపి లేకుండా కుండ పోతగా వర్షం కురుస్తోంది. దీంతో పలు ప్రాంతాలు జలమయమైనాయి. ఈ వర్షం కారణంగా.. ఆ యా ప్రాంతాల్లో ట్రాఫిక్ భారీగా స్తంభించింది. ఒక్కసారిగా వర్షం ప్రారంభం కావడంతో.. వాహనదారులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరోవైపు హైదరాబాద్ నగరంలో పలు ప్రాంతాల్లో సోమవారం భారీ వర్షం కురుస్తుందని వాతావరణ కేంద్రం ఇప్పటికే వెల్లడించింది. దీంతో ఎల్లో అలర్ట్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇంకోవైపు.. రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం వెల్లడించింది. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలుల కూడిన వానలు పడతాయని వెల్లడించింది. ఆగస్టు 20వ తేదీ వరకు తెలంగాణలోని అత్యధిక జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ నేపథ్యంలో ఎల్లో అలర్ట్ జారీ చేసిన విషయం విధితమే.

సీఎం రేవంత్‌కు రాఖీ కట్టిన మహిళానేతలు

హైదరాబాద్, ఆగస్టు 19 (ప్రజాస్వరం) : రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా సోదరీమణులు తమ సోదరులకు రాఖీకట్టేందుకు ఉత్సహం చూపుతున్నారు. ఆడబిడ్డలు తమ పుట్టింటికి చేరుకుని రక్షంపంచుకు పుట్టిన సోదరులకు రాఖీలు కట్టి బహుమతులు అందుకుంటున్నారు. అలాగే వారి ఆశీర్వచనాలు పొందుతున్నారు. ఇటు రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి ప్రజాప్రతినిధులందరికీ మహిళలు రాఖీలు కట్టేందుకు కూడుదుతున్నారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మహిళా మంత్రులు, ఎంఎల్ సహా మహిళా నేతలు రాఖీలు కట్టి వారి ఆనందాన్ని తెలియజేశారు. మంత్రి సీతక్క, ఎంపీ కావ్య, ఎమ్మెల్యేలు వర్ధన్ రెడ్డి, రాగమయి, కార్పొరేషన్ చైర్మన్లు బంధు శోభారాణి, నరేశ్ శారద, కాల్వ సుజాత, తదితరులు సీఎంకు రాఖీ కట్టారు. అలాగే ఎఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ కూడా సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టారు. రాఖీ కట్టే సమయంలో ముఖ్యమంత్రి సతీమణి, కుమార్తె, మనవడు కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. మహిళలా నేతలు రాఖీ కట్టడంపై సీఎం ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి రాఖీ కట్టడంపై మంత్రి సీతక్క మాట్లాడుతూ... సీఎంకు కూడా రాఖీ కట్టి పండగ శుభాకాంక్షలు తెలిపానని.. చాలా సంతోషంగా ఉందని అన్నారు. సోదరీ సోదరుల మధ్య అనురాగాలకు, ఆప్యాయతలకు ప్రతీక రాఖీ పండుగ అని మంత్రి సీతక్క అన్నారు. రాఖీ పండగ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మాయిలను నువ్వు గౌరవించుకోవాల్సిన అవసరాన్ని రాఖీ పండగ వాటి చెబుతుందన్నారు. మహిళా భద్రతకు పాటుపడదామని రాఖీ పండుగ సందర్భంగా అందరూ ప్రతిజ్ఞచేయాలన్నారు. మహిళలను గౌరవించుకోవడం మన సంస్కృతి అని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ అక్క చెల్లమ్మల మాదిరి సమాజంలో ప్రతి ఆడబిడ్డను గౌరవించాలని అన్నారు. ప్రతి మహిళను మన ఇంటి బిడ్డగా చూస్తే అఘాయిత్యాలు, అత్యాచారాలు జరగవన్నారు. '' ఆడబిడ్డలకు స్వేచ్ఛగా తిరిగే అవకాశం ఇద్దాం.. ఎదగనిద్దాం '' అంటూ అందరికీ రాఖీ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

హరీష్ రావు ఇంటి వద్ద రాఖీ సందడి

రాఖీ పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ కోకాపేట్‌లోని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు నివాసంలో పెద్ద సంఖ్యలో మహిళలు ఆయనకు రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. తనపై అభిమానం, ప్రేమతో రాఖీలు కట్టిన సోదరీమణులకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. రాఖీ పండుగ అన్నా చెల్లెళ్ల బంధానికి ప్రతీక అని, ఇలాంటి పండుగను అందరూ ప్రేమ, అభిమానాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళల శ్రేయస్సు, భద్రత కోసం తన వంతు కృషి నిరంతరం కొనసాగిస్తానని హరీష్ రావు పేర్కొన్నారు.

ఆర్టీసీ బస్సులో పురుడు పోసిన కండక్టరమ్మ

హైదరాబాద్, ఆగస్టు 19 (ప్రజాస్వరం) : రక్ష బంధన్ రోజు ఓ మహిళా కండక్టర్ తన మానవత్వాన్ని చాటుకున్నారు. బస్సులోని నిండు గర్భిణికి నొప్పులు వచ్చాయి. దీంతో బస్సు కండక్టర్ సమయస్ఫూర్తితో వ్యవహరించి.. ఆ నిండు గర్భిణికి పురుడు పోశారు. దీంతో తల్లి బిడ్డల ప్రాణాలను ఆమె కాపాడారు. సోమవారం ఉదయం గద్వాల్ డిపోకు చెందిన గద్వాల్ - హనుమకొండ రూట్‌లో వెళ్లి వెలుగు బస్సులో నిండు గర్భిణి సంధ్య.. రక్ష బంధన్ సందర్భంగా సోదరులతో రాఖీ కట్టించుకునేందుకు హనుమకొండకు బయలుదేరింది. బస్సు శామీర్‌పేట్ సమీపంలోకి రాగానే ఆమెకు నొప్పులు తీవ్రమయ్యాయి. బస్సు కండక్టర్ జి. భారతి పెంటిని సంప్రదించారు. బస్సును పక్కకు ఆపి.. మిగిలిన ప్రయాణికులకు దించేశారు అదే బస్సులో ప్రయాణిస్తున్న నర్సు సహాయంతో సంధ్యకు పురుడు పోశారు. సంధ్య ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం 108 సాయంతో తల్లిబిడ్డలను హనుమకొండలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా ఆ బిడ్డను కండక్టర్ ఎత్తుకున్న ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ పనియందు పై తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎండీ వి.సి. సజ్జనార్ ఎక్స్ వేదికగా స్పందించారు. రాఖీ పండుగ నాడు #TGSRTC బస్సులో గర్భిణికి డెలివరీ చేసి ఓక మహిళా కండక్టర్ మానవత్వం చాటుకున్నారని జీబీఎన్‌ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. "ఓ మహిళా కండక్టర్ తాను పడుకు నిద్రపోతూన్న బస్సులో గర్భిణికి పురిటి నొప్పులు రాగా, ఆమె వెంటనే స్పందించి బస్సులో ప్రయాణిస్తూన్న నర్సుతో కలిసి ప్రసవం చేశారు. అనంతరం తల్లీబిడ్డను స్థానిక ఆస్పత్రికి తరలించారు" అని ఆ పోస్ట్‌లో అయన పేర్కొన్నారు. బస్సులో గర్భిణి పురుడు పోసిన కండక్టర్ భారతిని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. సమయ స్ఫూర్తితో వ్యవహరించి తల్లిబిడ్డల ప్రాణాలను కాపాడిన కండక్టర్‌కు ఈ సందర్భంగా పొగడ్తలతో ముంచెత్తారు. మరోవైపు సంధ్య .. ఆమె అడ బిడ్డకు జన్మనిచ్చారు.. 108 ద్వారా సమీపంలోకి ఆసుపత్రికి వారిని తరలించడంపై ఆమె కుటుంబ సభ్యులు సహకారం అందుకున్నారు. తాను సైతం ఆసుపత్రికి చేరుకున్నారు.

విద్యార్థులతో మోడీ రాఖీ వేడుకలు

దేశవ్యాప్తంగా రక్షా బంధన్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి ఆశీర్వదిస్తున్నారు. ప్రధాని మోదీ సైతం వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారు. ఇవాళ ఉదయాన్నే ఢిల్లీలోని ఓ పాఠశాలకు వెళ్లిన మోదీ విద్యార్థులతో ముచ్చటించారు. వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. అనంతరం చిన్నారులంతా ఒక్కొక్కరుగా వచ్చి మోదీ చేతికి రాఖీలు కట్టారు. సందర్భానుసారం విభిన్న వేషధారణతో ఆకట్టుకునే మోదీ రాఖీ పండగకు కూడా తన ప్రత్యేకతను చాటుకున్నారు. మోదీ ధరించిన దుస్తులు నెటిజన్లను అమితంగా ఆకట్టుకున్నాయి.

ఇప్పటికైనా

కళ్లు తెరవండి

హరీష్ రావు ట్వీట్

హైదరాబాద్, ఆగస్టు 19 (ప్రజాస్వరం) : రైతులందరికీ రుణమాఫీ చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు ప్రభుత్వాన్ని కోరారు. ఆందోళనలో ఉన్న రైతాంగానికి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని మరోసారి డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా వెల్లడించారు. రుణమాఫీ కాలేదన్న రైతులను అరెస్టులు చేస్తారా ప్రశ్నించారు. రుణమాఫీ కాలేదని ఆదిలాబాద్ జిల్లా తలమడుగులో నిరసన తెలియజేస్తున్న రైతులను అరెస్టులు చేయడం హేయమైన చర్య అని, పోలీసు యాక్ట్ పేరు చెప్పి, జిల్లాలో నిరసనలు, ఆందోళనలు చేయొద్దని పోలీసులు హుకుం జారీ చేయడం హక్కులను కాలరాయడమేనని పేర్కొన్నారు. రైతులకు రుణమాఫీ కాకపోవడంతో కలెక్టరేట్లు, వ్యవసాయ కార్యాలయం, బ్యాంకుల చుట్టూ తిరిగి విసిగి వేసారి పోయారని, ఏం చేయాలో తెలియక బివరకు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారని, అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోందని పేర్కొన్నారు. రుణమాఫీ సమస్యకు పరిష్కారం చూపకుండా, పోలీసులను పెట్టింది గొంతెత్తిన వారిని బెదిరించడం, ఆఖరదొక్కే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. ఏకకాలంలో ఆగస్టు 15లోపు రుణ మాఫీ చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి ఆచరణలో మాత్రం అట్టర్ ఫ్లాప్ అయ్యారన్నారు. నమ్మి ఓటేసినందుకు రైతన్నను నట్టేట ముంచారన్నారు. ఎద్దు ఏడ్చిన ఎవ్వరు, రైతు ఏడ్చిన రాజ్యం ఏనాడూ బాగుపడ్డట్టు చరిత్రలో లేదన్న విషయాన్ని కాంగ్రెస్ పాలకులు మర్చిపోయినట్లు ఉన్నారని తెలిపారు. ఆదిలాబాద్ సహా ఇతర జిల్లాల్లో రైతన్నలపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేదంటే అరెస్టు చేసిన రైతన్నలకు అండగా జీఆర్ఎస్ పార్టీ కార్యాచరణ ప్రకటిస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సకల మర్యాదలతో తొలగిస్తాం

హైదరాబాద్, ఆగస్టు 19 (ప్రజాస్వరం) : సచివాలయం ముందు తెలంగాణ తల్లి స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహం ప్రతిష్ఠిస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ సంచలన కామెంట్స్ చేశారు. ఈ మేరకు ఆయన తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడారు. తెలంగాణ తల్లికి కేటాయించిన స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెడుతున్నారని, తాము మరోసారి అధికారంలోకి రాగానే దానిని తరలిస్తామని స్పష్టంచేశారు. రాహుల్ గాంధీ దగ్గర మార్కులు కొట్టేయాలి అంటే గాంధీభవన్లోనూ రేవంత్ రెడ్డి ఇంట్లోనే రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టుకోవాలని సూచించారు. వందలాది మంది తెలంగాణ ప్రజల ప్రాణాలు తీసిన కాంగ్రెస్ పార్టీ మరోసారి తెలంగాణ అత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని పక్కకు పెట్టి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెడుతుందన్నారు.